www.eenadupratibha.net

# TET PAPER-I MODEL GRAND TEST

ప్రశ్నలు: 150 | మొత్తం మార్కులు: 150 | సమయం: 150 నిమిషాలు

## శిశువికాసం - పెడగోజి

1. బహుల ప్రజ్ఞ సిద్ధాంతాన్ని ప్రతిపాదించినవారెవరు?
   1) హోవర్డ్ గార్డనర్ 2) జాన్ మేయర్ 3) పీటర్ సలోవే 4) విలియం స్టెర్న్
2. ఏ వ్యక్తికైనా సాధించిన సఫలతలో లేదా విజయంలో సాధారణ ప్రజ్ఞ కంటే, ఉద్వేగాత్మక ప్రజ్ఞ అధిక ప్రాముఖ్యం కలిగి ఉంటుందని భావించిందెవరు?
   1) సలోవే 2) డేనియల్ గోల్‌మన్ 3) మేయర్ 4) టెర్మన్
3. వ్యక్తిలో అభిరుచిని పెంపొందించి మంచి సాఫల్యత సాధించే విధంగా చేసేదేది?
   1) వైఖరి 2) ప్రజ్ఞ 3) సహజ సామర్థ్యం 4) సృజనాత్మకత
4. పూర్తిగా చేసిన పనులకంటే మధ్యలో వదిలేసిన విషయాలు లేదా పనులు బాగా జ్ఞాపకం ఉంటాయనే భావన-
   1) డెజావు 2) జైగార్నిక్ ప్రభావం 3) శబ్ద ప్రమాణం 4) సంవేదన స్మృతి
5. పాఠశాల నుంచి తోటి విద్యార్థులతో కలిసి సినిమాకు వెళ్లాలని ఉంది. కానీ, సినిమాకు వెళితే తల్లిదండ్రులు దండిస్తారేమోననే భయమూ ఉంది. ఈ స్థితి ఏ సంఘర్షణ?
   1) ఉపగమ-ఉపగమ 2) పరిహార-ఉపగమ 3) ఉపగమ-పరిహార 4) పరిహార-పరిహార
6. ఒక విద్యార్థికి 'పాడుతా తీయగా' పాటల పోటీలో పాల్గొనాలని ఉన్నప్పటికీ, పాల్గొంటే సరిగా పాడలేనని, బహుమతి రాదనే ఉద్దేశంతో పాల్గొనకపోవడం అనేది-
   1) విస్థాపనం 2) ప్రక్షేపణం 3) ప్రతిగమనం 4) ఉపసంహరణ
7. సమూహ సంశ్లేషకత తక్కువగా ఉన్నప్పుడు కిందివాటిలో సరైంది ఏది?
   1) సమూహ లక్ష్యాలు నెరవేరడం కష్టం 2) సమూహ ఉనికి ప్రమాదకరం
   3) సమూహ సంశ్లేషక స్థాయిల్లో భేదాలుంటాయి 4) పైవన్నీ
8. అనిర్దేశిక మంత్రణాన్ని ప్రతిపాదించినవారెవరు?
   1) విలియంసన్ 2) కార్ల్‌రోజర్స్ 3) థార్న్ 4) పెపిన్స్కీ
9. కోల్‌బర్గ్ ప్రకారం వ్యక్తి నైతిక వికాసం దేనిపై ఆధారపడి ఉంటుంది?
   1) శారీరక సామర్థ్యం 2) ఉద్వేగ సామర్థ్యం
   3) సంజ్ఞానాత్మక సామర్థ్యం 4) సాంస్కృతిక సామర్థ్యం
10. పదిల పరుచుకునే భావన ఏర్పడే దశ ఏది?
    1) సంవేదన ప్రచాలకదశ 2) పూర్వ ప్రచాలకదశ
    3) మూర్త ప్రచాలకదశ 4) నియత ప్రచాలకదశ

www.eenadupratibha.net

11. కార్ల్ రోజర్స్ ప్రకారం ఆందోళన, ఒత్తిడికి కారణం ఏమిటి?

1) చేతన ప్రేరణ 2) అచేతన ప్రేరణ

3) ఆత్మభావనలో ఒడుదుడుకులు 4) లక్ష్యం లేకపోవడం

12. 'రిఫ్లెక్షన్స్ ఆన్ లాంగ్వేజ్' గ్రంథ రచయిత ఎవరు?

1) జీన్ పియాజె 2) కొహెలర్ 3) వైగాట్‌స్కీ 4) ఛామ్‌స్కీ

13. ఏ దశలోని పిల్లల్లో అనుకరణ ఎక్కువగా ఉంటుంది?

1) పూర్వ బాల్యదశ 2) ఉత్తర బాల్యదశ 3) పూర్వ కౌమారదశ 4) శైశవదశ

14. స్మృతిని పెంపొందించడంలో ప్రధానమైందేది?

1) బట్టీ పద్ధతి 2) రిహార్సల్ 3) నిర్విరామ అభ్యాసం 4) ఏదీకాదు

15. శిశువుల్లో పుట్టుకతోనే భాషను ఆర్జించే సామర్థ్యాలుంటాయని పరికల్పన చేసిన సిద్ధాంతకర్త ఎవరు?

1) ఛామ్‌స్కీ 2) వైగాట్‌స్కీ 3) కోఫ్కా 4) పియాజె

16. పాఠ్యప్రణాళికను విద్యార్థుల మానసిక స్థాయికి తగినట్టుగా తీర్చిదిద్దడం అనేది-

1) సృజనాత్మక సూత్రం 2) సంరక్షణ సూత్రం

3) సంపూర్ణ సూత్రం 4) శిశుకేంద్రీకృత సూత్రం

17. 'బాగా పాటలు పాడే వ్యక్తి, నృత్యం చేయలేకపోవడం' అనేది-

1) వ్యక్తి అంతర్గత వైయక్తిక విభేదం 2) వ్యక్తి అంతర తరగతి భేదం

3) వ్యక్తి అంతర వైయక్తిక భేదం 4) పైవన్నీ

18. జ్ఞానేంద్రియాల వికాసం ఎక్కువగా ఉండే దశ ఏది?

1) శైశవ దశ 2) నవజాతశిశు దశ

3) బాల్య దశ 4) కౌమార దశ

19. 'ప్రజ్ఞామాపన పితామహుడు' ఎవరు?

1) గాల్టన్ 2) టెర్మన్ 3) స్టెర్న్ 4) బినే

20. 'ఔద్యోగిక మార్గదర్శకం - మంత్రణ కార్యక్రమం' ఉద్దేశం ఏమిటి?

1) వృత్తిపరమైన సమస్యలు 2) విద్యావిషయక సమస్యలు

3) విద్యార్థుల వికాసం 4) వ్యక్తిగత సమస్యలు

21. 'నీకు పాలు ఇష్టం లేకపోతే జున్ను, వెన్న, నెయ్యి, పెరుగు లాంటి పాల సంబంధిత ఉత్పత్తులేవీ ఇష్ట పడవు' ఇది ఏ కారణంగా జరుగుతుంది?

1) శిక్షణా బదలాయింపు 2) పరిహార అభ్యసనం

3) జైవిక అడ్డంకులు 4) ఏవీకావు

22. నవజాత శిశుదశ ప్రత్యేక లక్షణమేమిటి?

1) విలీనీకరణం 2) సర్దుబాటు 3) ఏడవడం 4) అవధానం

www.eenadupratibha.net

23. మానసిక వికాసంలో ప్రధానమైందేది?

1) సంవేదనం-ప్రత్యక్షం 2) భావనోద్భవం 3) ఆలోచన 4) కల్పనాశక్తి

24. కష్టపడి గమ్యం చేరడానికి ఉపయోగపడే ఉద్వేగం ఏమిటి?

1) భయం 2) కోపం 3) ఉల్లాసం 4) వ్యాకులత

25. 'పునఃస్మరణ కంటే గుర్తించడం తేలిక' - దీనికి కారణమేమిటి?

1) అంశం ప్రస్తుతం లేదా నిత్యజీవితంలోనిదై ఉంటుంది

2) అంశం తాత్కాలికంగా మరచిపోయేది

3) పుట్టకముందే ఇది నిర్మించి ఉంటుంది 4) ఒడుదుడుకులతో ఉంటుంది

26. విద్యార్థికి స్వీయ అభ్యసన కృత్యాల్లో పాల్గొనడం ద్వారా ఏం పెంపొందుతాయి?

1) వైఖరులు 2) సామర్థ్యాలు 3) అభిరుచులు 4) పద్ధతులు

27. ఎవరి పాండిత్య వాదం ఆధునిక మనోవిజ్ఞాన శాస్త్రంలో సంరచనాత్మక వాదానికి దారితీసింది?

1) పెస్టాలజీ 2) ప్లేటో 3) సెయింట్ అగస్టీన్ 4) ఫ్రోబెల్

28. ఒక విద్యార్థి ఎరుపురంగు దీపం వెలిగినప్పుడు కాకుండా, ఆకుపచ్చరంగు దీపం వెలిగినప్పుడే రోడ్డు దాటడం అనేది-

1) సామాన్యీకరణం 2) విచక్షణ 3) విరమణ 4) ఆయత్నసిద్ధస్వాస్థ్యం

29. కిందివాటిలో నిరంతర సమగ్ర మూల్యాంకన లక్ష్యం ఏమిటి?

1) బోధనలో నాణ్యతను, అత్యధిక స్థాయిని నిర్ధరించడం, నిర్వర్తించడం

2) మూల్యాంకనం పరిధిని పాండిత్యరంగానికి మాత్రమే పరిమితం చేయడం

3) బోధనాభ్యసన ప్రక్రియలో మూల్యాంకనానికి ప్రత్యేక భాగాన్ని ఏర్పాటు చేయడం

4) పైవన్నీ

30. కార్యకారణ సంబంధాలను సులభంగా గుర్తించడానికి వీలయ్యే పద్ధతి ఏది?

1) సర్వే పద్ధతి 2) ప్రయోగ పద్ధతి 3) వ్యక్తిచరిత్ర పద్ధతి 4) పరీక్షా పద్ధతి

## తెలుగు

31. సమ ప్రాధాన్యమున్న వాక్యాలు కలిసి ఒకే వాక్యంగా ఏర్పడితే అది-

1) సామాన్య వాక్యం 2) సంశ్లిష్ట వాక్యం 3) సంయుక్త వాక్యం 4) నామ్నీకరణ వాక్యం

32. 'కీర్తి హంసలాగా ఆకాశగంగలో మునుగుతోంది' - ఈ వాక్యంలో ఉపమేయం ఏది?

1) కీర్తి 2) మునుగుతోంది 3) ఆకాశగంగ 4) హంస

33. 'ఛందస్సులో మాత్ర' అంటే ఒక క్షణంలో ఎన్నో భాగం?

1) 2 2) 3 3) 4 4) 6

www.eenadupratibha.net

34. 'మిళిందం' అనే పదానికి అర్థం ఏమిటి?

1) మిణుగురు పురుగు 2) భార్య 3) సువాసన 4) తుమ్మెద

35. 'పట్టణం, ఇల్లు, శరీరం'- అనే నానార్థాలు ఉన్న పదమేది?

1) తీరం 2) పురం 3) దర్శనం 4) తీర్థం

36. వ్యాకరణ పరిభాషలో క,చ,ట,త,ప లను ఏమని పిలుస్తారు?

1) పరుషాలు 2) సరళాలు 3) స్థిరాలు 4) అంతస్థాలు

(37–41) కింది పద్యాన్ని చదివి ప్రశ్నలకు జవాబులను రాయండి.

'కొడుకుల్ పుట్టరటంచు నేడ్తు రవివేకుల్ జీవన భ్రాంతులై
కొడుకుల్ పుట్టరె కౌరవేంద్రున కనేకుల్ వారిచే నేగతుల్
వాడసెం? పుత్రులు లేని యా శకునకున్ వాటిల్లెనే దుర్గతుల్
చెడునే మోక్షపదం బపుత్రునకున్ శ్రీకాళహస్తీశ్వరా!'

37. పుత్రులులేని మహర్షి ఎవరు?

1) వ్యాసుడు 2) పరాశర మహర్షి 3) శుక మహర్షి 4) విశ్వామిత్రుడు

38. 'కౌరవేంద్రుడు' అనే పదం ఏ సంధికి ఉదాహరణ?

1) యణాదేశ సంధి 2) వృద్ధి సంధి 3) అనునాసిక సంధి 4) గుణసంధి

39. పున్నామ నరకం నుంచి రక్షించువాడు - అనే వ్యుత్పత్తి ఉన్న పదమేది?

1) పుత్రుడు 2) కొడుకు 3) మోక్షం 4) అవివేకి

40. 'మోక్షం' అనే పదానికి పర్యాయ పదం కానిదేది?

1) కైవల్యం 2) పరమపదం 3) ముక్తి 4) కల్పాంతం

41. శ్రీకాళహస్తీశ్వర శతక కర్త ధూర్జటి ఏ శతాబ్దానికి చెందిన కవి?

1) 15 2) 16 3) 13 4) 11

(42–45) కింది గద్యాన్ని చదివి ప్రశ్నలకు జవాబులను రాయండి.

వీరేశలింగం పంతులుగారు ఆంధ్రభాషకు చేసిన సేవ ఎనలేనిది. పంతులుగారికి పూర్వము నవల లేదు. వారు రచించిన 'రాజశేఖర చరిత్ర' తెలుగులో ప్రసిద్ధిగాంచింది. మహాకవి కాళిదాసు రచించిన 'అభిజ్ఞాన శాకుంతలము'ను తెలుగునకు అనువదించారు. ఆంధ్రకవుల చరిత్ర, స్వీయ చరిత్ర మొదలగు కొత్త పోకడలను తెలుగుభాషలో వెలువరించారు. వారు కవిగా సంపాదించిన కీర్తికంటే సంఘసంస్కర్తగా ఎనలేని ఖ్యాతిగడించారు. వితంతు వివాహములను, స్త్రీ విద్యను ప్రోత్సహించారు. హితకారిణి సమాజమును స్థాపించి దాని ద్వారా అనాథ స్త్రీ ఉద్ధరణకు పాటుపడ్డారు.

42. తెలుగు భాషలో మొదటి నవల ఏది?

1) రాజశేఖర చరిత్ర 2) ఆంధ్రకవుల చరిత్ర 3) హితకారిణి 4) స్వీయ చరిత్ర

43. 'సంఘ సంస్కర్త' అనేది ఏ సమాసానికి ఉదాహరణ?

1) ద్వంద్వ 2) షష్ఠీ తత్పురుష 3) ద్వితీయా తత్పురుష 4) బహువ్రీహి



www.eenadupratibha.net

44. 'హితకారిణి సమాజ' స్థాపన ఉద్దేశం ఏమిటి?

1) మహిళా రచనలను ప్రోత్సహించడం 2) స్త్రీ విద్యను ప్రోత్సహించడం

3) వితంతు వివాహాలు చేయించడం 4) అనాథ స్త్రీ ఉద్ధరణకు పాటుపడటం

45. 'స్త్రీ' అనే పదానికి వికృతి పదం ఏమిటి?

1) ఇల్లాలు 2) ఇంతి 3) ఉవిద 4) మహిళ

46. కిందివాటిలో భూతకాల అసమాపక క్రియ వ్యతిరేక రూపం ఏమిటి?

1) చెప్పక 2) చెప్పకపోయినా 3) చెప్పకపోతే 4) చెప్పి

47. 'సొరకాయ'ను దక్షిణ మండలంలో ఏమని పిలుస్తారు?

1) ఆనపకాయ 2) అనిగెంకాయ 3) సొరకాయ 4) తుంబీఫలం

48. 'ఆ పద్యం పూర్తికాకముందే పై కప్పీలో ఇరుక్కున్న తీగ సవరించబడింది' దీన్ని కర్తరీ వాక్యంలోకి మార్చి రాయండి.

1) ఆ పద్యం పూర్తికాకముందే పై కప్పీలో ఇరుక్కున్న తీగ సవరించబడింది.

2) ఆ పద్యం పూర్తికాకముందే సవరించడింది పై కప్పీలో ఇరుక్కున్న తీగ

3) ఆ పద్యం పూర్తయిన తర్వాత పై కప్పీలోని తీగ సవరించబడింది

4) ఆ పద్యం పూర్తికాకముందే పై కప్పీలో ఇరుక్కున్న తీగను సవరించారు

49. గుర్రం జాషువాను భారత ప్రభుత్వం ఏ బిరుదుతో సత్కరించింది?

1) నవయుగ కవి చక్రవర్తి 2) కళాప్రపూర్ణ 3) కవికోకిల 4) పద్మభూషణ్

50. ద్విపాద మకుటం ఉన్న శతకం ఏది?

1) దాశరథీ శతకం 2) ఆంధ్రనాయక శతకం

3) శ్రీకాళహస్తీశ్వర శతకం 4) వేమన శతకం

51. 'జలరుహ నాభుడిట్లు నందన పారిజాతముం బలిమె పెకల్చి యెత్త...' అనే పద్యం ఏ ప్రబంధంలోది?

1) మనుచరిత్ర 2) వసుచరిత్ర 3) పాండురంగమాహాత్మ్యం 4) పారిజాతాపహరణం

52. కొందరు వ్యవసాయం చేస్తారు- ఈ వాక్యంలో 'కొందరు' అనేది-

1) సంబంధ బోధక సర్వనామం 2) అనిర్దేశాత్మక సర్వనామం

3) నిశ్చయార్థక సర్వనామం 4) ప్రశ్నార్థక సర్వనామం

53. పేదాది శబ్దాలకు 'ఆలు' శబ్దం పరమైతే రుగాగమం వచ్చే సమాసమేది?

1) కర్మధారయ సమాసం 2) షష్ఠీ తత్పురుష సమాసం

3) బహువ్రీహి సమాసం 4) ద్వంద్వ సమాసం

54. 'ప్రాణభయంబున గగనంబున కెగసిచనె'- ఈ వాక్యాన్ని ఆధునిక భాషలో రాయండి.

1) ప్రాణభయంతో గగనంలోకి ఎగసింది 2) గగనంబున కెగసి చనెను ప్రాణభయంతో

3) ఎగసిచనె ప్రాణభయంతో గగనంబునకు 4) ప్రాణభయంతో గగనానికి ఎగిరిపోయింది.



www.eenadupratibha.net

55. భాషా కమిషన్ ఏర్పాటుచేయాలని సిఫారసుచేసిన పరిశీలనా సంఘం అధ్యక్షుడు ఎవరు?

1) పి.వి. నరసింహారావు 2) కాసు బ్రహ్మానందరెడ్డి

3) వందేమాతరం రామచంద్రరావు 4) గిడుగు రామమూర్తి

56. విద్యార్థి ఉదాహరణలను సొంతంగా ఇస్తాడు అనే స్పష్టీకరణ ఏ లక్ష్యానికి సంబంధించింది?

1) జ్ఞానం 2) అవగాహన 3) వైఖరి 4) నైపుణ్యాలు

57. భాషా కౌశలాలు ఎన్ని?

1) 8 2) 6 3) 2 4) 4

58. పద్యబోధనకు ఉత్తమమైన పద్ధతేది?

1) పూర్ణ పద్ధతి 2) ఖండ పద్ధతి 3) ఆకాంక్ష పద్ధతి 4) పఠన పద్ధతి

59. పాఠ్యాత్మక సముపార్జనాన్ని మాపనం చేసేదేది?

1) నికష 2) మూల్యాంకనం 3) పరీక్ష 4) పరిగణన

60. OHP ఏ రకమైన బోధనోపకరణానికి చెందింది?

1) శ్రవ్య 2) దృశ్య 3) దృశ్య, శ్రవ్య 4) ద్విమితీయ

## ENGLISH

61. If I .... (be) king I would marry hundred queens.

*Fill in the blank with the correct form of the word given in the bracket.*

1) was 2) is 3) are 4) were

62. I am a teacher *Add the right question tag*

1) amn't I ? 2) arn't I? 3) isn't it? 4) am I?

63. I did it - *The negative form of the sentence is*

1) I do not do it 2) I am not do it 3) I did not do it 4) I didn't it

64. I consider it .... honour to meet you

*Choose the correct article.*

1) a 2) an 3) the 4) no article

65. He is jealous .... his friends success.

1) on 2) upon 3) from 4) of

66. Could you wait for a movement, please

*The language function of the above expression is-*

1) Inviting 2) Asking information

3) Requesting 4) Offering

www.eenadupratibha.net

67. She has been absent .... last friday.

*Choose the correct preposition*

1) by  2) for  3) since  4) from

68. He'd never met her before, ....

*Choose the correct question tag.*

1) had he ?  2) did he?  3) would he?  4) should he?

69. What is the antonym of 'Transparent'?

1) Obvious  2) Lucid  3) Glossy  4) Turbid

*(70-74) Read the following passage carefully and answer the questions given below it.*

The suspicion that smoking has something to do with cancer of the lungs rests on several kinds of evidence first, Though death rates from most kinds of cancer have fallen in the past twenty years or so deaths from cancer of the lung have apparently increased. This increase is said to have coincided with and roughly paralleled and increased consumption of cigarettes which, of course, proves nothing in itself. The increase has probably also coincided with an increased use of refrigerators and consumption of ice cream. Further step in the argument is that in iceland, where there has been, until recently, Little cigarette smoking the same increase in lung cancer has not occurred.

70. In iceland-

1) there are no smokers at all  2) not many smoke

3) smoking is prohibited  4) absence of refrigeration prevents cancer

71. The passage is an example of-

1) Investigative reporting  2) Science writing

3) The authors uncertainty about what he writes

4) Writing which has an underlying purpose

72. The passage establishes-

1) For certain that smoking cancer lung - cancer

2) That there is an apparent connection between cigarette smoking and lung cancer

3) That refrigeration causes lung cancer

4) That icelanders are immune from cancer

73. 'Consumption' as used in the passage means-

1) using of  2) eating of  3) wasting of  4) making of

www.eenadupratibha.net

74. The author calls the connection between smoking and lung cancer as only a suspicion because-

1) Smokers feel guilty of their act

2) Smokers are suspected to suffer from cancer

3) Smokers do suspicious acts

4) The connection is only discerned and not established.

75. He said “Will you listen to such a man?”- *This can be reported as .....*

1) He asked to them whether they would listen to such a man.

2) He asked them whether they would listen to such a man

3) He asked them if they will listen to such a man

4) He asked them that they would listen to such a man.

76. Formal language is used in-

1) Letter to friend
2) Letter to parent
3) Official
4) Letter to uncle

(77-80) Fill in each of the numbered blanks in the following passage with the most suitable word out of the alternative (below the passage) given against each number.

Let’s go __________(77) a walk __________(78) the road to the corner shop. I Want to buy __________ (79) books for my brother. His teacher has asked him to get them __________(80) tomorrow’s class.

77. 1) at 2) an 3) for 4) by

78. 1) down 2) in 3) on 4) from

79. 1) few 2) some 3) any 4) a

80. 1) into 2) in 3) for 4) by

81. This proves his guilt.

Choose the correct complex form for the simple sentence.

1) This proves that he is guilty.
2) His guilt is proved.
3) He is definitely guilty.
4) He says that he is guilty.

82. Somebody has broken the chair. *Choose the correct passive form.*

1) The chair has been broken by somebody

2) The chair is broken

3) The chair has been broken.
4) The chair was broken by somebody

www.eenadupratibha.net

83. He was very strong. He was defeated *Choose the correct compound sentence form.*

1) He was strong and defeated himself.

2) He was very strong yet he was defeated.

3) He was strong and he defeated.

4) He was very strong, so he was defeated.

84. Choose the word in which the letter 'b' is silent.

1) Sabotage 2) Debit 3) Subject 4) Subtle

## ENGLISH PEDAGOGY

85. Reading is a ..... skill.

1) Receptive 2) Productive 3) Deceptive 4) Corrective.

86. Learning a language means .....

1) learning to speak and write in the language.

2) learning to listen and speak in the language.

3) learning to speak, read and write in the language.

4) learning to read and write in the language.

87. NCF-2005 believes that a curriculum should be ..... in approach to learning.

1) Pragmatic 2) Holistic 3) Symbolic 4) Diametric

88. The hallmark structural approach is-

1) forming of speech habits.

2) mastery of selected structures in meaningful situations.

3) memorisation of vocabulary. 4) repetition and drills.

89. Understanding the tone of the speaker is the micro skill of-

1) Speaking 2) Listening 3) Writing 4) Intonation

90. A file/ folder with a collection of learners work assembled over a period of time is called .....

1) Diary 2) Journal writing

3) Portfolio 4) Narratives

www.eenadupratibha.net

# గణితం

91. కిందివాటిలో సరి ప్రధాన సంఖ్య ఏది?

1) 4 2) 6 3) 2 4) 14

92. కోటిలో ఎన్ని సున్నాలు ఉంటాయి?

1) 4 2) 5 3) 6 4) 7

93. ఒక క్రికెట్ మ్యాచ్‌లో సెహ్వాగ్ 56 పరుగులు చేశాడు. సెహ్వాగ్ కంటే టెండూల్కర్ 15 పరుగులు ఎక్కువ చేశాడు. టెండూల్కర్ చేసిన పరుగులెన్ని?

1) 41 2) 61 3) 71 4) 62

94. అదే సంఖ్యను మళ్లీమళ్లీ తీసివేయడాన్ని ఏమంటారు?

1) తీసివేత 2) కూడిక 3) గుణకారం 4) భాగహారం

95. 99కి సరిపడే రోమన్ సంజ్ఞను గుర్తించండి.

1) LXXXIX 2) XIXC 3) XCIX 4) ఏదీకాదు

96. కిందివాటిలో 9 నిశ్శేషంగా భాగించే సంఖ్య ఏది?

1) 43216 2) 64734 3) 37827 4) 12346

97. 12, 15 క.సా.గు. ఎంత?

1) 30 2) 24 3) 60 4) 120

98. 8, 10, 21 లతో భాగిస్తే వరుసగా 5, 7, 18లు శేషాలుగా వచ్చే కనిష్ఠ సంఖ్య ఏది?

1) 840 2) 837 3) 843 4) ఏదీకాదు

99. లలిత గంటకు $2\frac{1}{4}$ కి.మీ. వేగంతో నడిస్తే, 2 గంటల్లో ఎన్నికిలోమీటర్లు ప్రయాణిస్తుంది?

1) $1\frac{1}{2}$ 2) $2\frac{9}{4}$ 3) $4\frac{1}{2}$ 4) $4\frac{1}{4}$

100. $\frac{1}{100}$ ను ఏమంటారు?

1) దశాంశం 2) శతాంశం 3) సహస్రాంశం 4) శతసహస్రాంశం

101. మార్చి 5 కు 14 రోజుల ముందు ఏ తేదీ అవుతుంది? (లీపు సంవత్సరం కాదు)

1) ఫిబ్రవరి 18 2) ఫిబ్రవరి 19 3) ఫిబ్రవరి 17 4) ఫిబ్రవరి 20

102. రహీమ్ ఒకరోజు ఒక పుస్తకంలో $\frac{3}{4}$ భాగం మాత్రమే చదివాడు. ఇంకా అతడు చదవాల్సిన భాగమెంత?

1) $\frac{2}{4}$ 2) $\frac{1}{3}$ 3) $\frac{1}{4}$ 4) $\frac{1}{2}$

103. ఒక వృత్తానికి గీయగలిగే వ్యాసాల సంఖ్య ఎంత?

1) 1 2) 3 3) 5 4) అనంతం

www.eenadupratibha.net

104. 3 కి.మీ. 200మీ. లను మీటర్లలోకి మార్చండి.

1) 3000 2) 3200 3) 3400 4) 2800

105. ఒక లీటర్ పెట్రోల్‌తో ఒక మోటర్ సైకిల్ 45 కి.మీ. దూరం వెళుతుంది. అయితే 10 లీ. పెట్రోల్‌తో ఆ మోటారు సైకిల్ ఎంత దూరం ప్రయాణిస్తుంది?

1) 4.5 కి.మీ. 2) 450 మీ. 3) 450 కి.మీ. 4) ఏదీకాదు

106. బరువును తూచడానికి ప్రామాణిక కొలత ఏది?

1) కిలోగ్రాము 2) గ్రాము 3) మీటర్ 4) లీటర్

107. ఒక శతాబ్దానికి ఎన్ని సంవత్సరాలు?

1) 10 2) 100 3) 1000 4) 50

108. ఒక పాఠశాలలో 480 మంది బాలురు, 370 మంది బాలికలున్నారు. బాలికలు, బాలుర నిష్పత్తి ఎంత?

1) 48 : 37 2) 37 : 48 3) 2 : 3 4) 3 : 2

109. ఒక వస్తువును రూ.900లకు కొని, 1000కి అమ్మితే ఎంత శాతం లాభం వస్తుంది?

1) $11\frac{1}{9}\%$ 2) 11% 3) $11\frac{9}{1}\%$ 4) $\frac{19}{11}\%$

110. కమ్మీరేఖా చిత్రంలో అన్ని కమ్మీల ..... సమానం

1) పొడవులు 2) వెడల్పులు 3) ఆకారాలు 4) ఏదీకాదు

111. ఒక డెసీ లీటరు ఎన్ని లీటర్లకు సమానం?

1) 0.01 2) 10 3) 0.1 4) 0.001

112. ఒక చతురస్రాకార స్థలం భుజం పొడవు 55 మీ. అయితే దాని చుట్టుకొలత ఎంత?

1) 200 మీ. 2) 220 మీ. 3) 240 మీ. 4) 230 మీ.

113. ఒక రేఖాఖండానికి ఉండే తుది బిందువుల సంఖ్య-

1) 1 2) అనంతం 3) 2 4) 3

114. చతురస్రానికి ఉండే సౌష్ఠవాక్షాలు ఎన్ని?

1) 2 2) 4 3) 3 4) 1

115. కిండర్ గార్టెన్ పద్ధతిని ప్రవేశపెట్టిన వారెవరు?

1) జాన్ డ్యూయీ 2) ఫ్రోబెల్ 3) మాంటిస్సోరి 4) సోక్రటీస్

116. నేపియర్ పట్టికల ద్వారా వేటిని సులభంగా బోధించవచ్చు?

1) సంకలన సమస్యలు 2) భాగహార సమస్యలు

3) గుణకార సమస్యలు 4) వ్యవకలన సమస్యలు

117. పాఠ్య పథక రచనలోని సోపానాలను రూపొందించిన శాస్త్రవేత్త ఎవరు?

1) హెర్బర్ట్ 2) బ్లూమ్స్ 3) మాంటిస్సోరి 4) ఫ్రోబెల్

www.eenadupratibha.net

118. పిల్లల్లో స్వీయ క్రియాశీలత, స్వీయ అభ్యసనానికి దోహదం చేసే పద్ధతి ఏది?

1) అన్వేషణా పద్ధతి 2) ప్రాజెక్ట్ పద్ధతి 3) సమస్యా పరిష్కార పద్ధతి 4) క్రీడా పద్ధతి

119. తెలిసిన జ్ఞానాన్ని నూతన పరిస్థితులకు అన్వయింపజేయడం ఏ లక్ష్యానికి చెందింది?

1) జ్ఞానం 2) అవగాహన 3) నైపుణ్యం 4) వినియోగం

120. విద్యార్థుల భావ స్వేచ్ఛకు అవకాశం కల్పించే ప్రశ్నలేవి?

1) వ్యాసరూప 2) లఘుసమాధాన 3) సంక్షిప్త సమాధాన 4) విషయనిష్ఠ

121. రక్తంలో ఉండే మలినాలను వేరుపరిచే అవయవమేది?

1) మెదడు 2) మూత్రపిండాలు 3) ఊపిరితిత్తులు 4) గుండె

122. కిందివాటిలో గుల్మం ఏది?

1) మిరప 2) ఆవ 3) గన్నేరు 4) మామిడి

123. వెడల్పాటి దువ్వెన లాంటి ముక్కు ఉండి, బురద నీటిని వడపోసి పురుగులను తినే పక్షి ఏది?

1) లకుముకిపిట్ట 2) బాతు 3) కొంగ 4) తేనెపిట్ట

124. అపరాలు, మాంసంలో లభించే ఏ పోషకాలు శరీర నిర్మాణానికి, పెరుగుదలకు తోడ్పడతాయి?

1) మాంసకృత్తులు 2) పిండి పదార్థాలు 3) కొవ్వులు 4) విటమిన్లు

125. సౌరశక్తిని ఇంధనంగా ఉపయోగించే పొయ్యి ఏది?

1) గోబర్ గ్యాస్ 2) పొట్టు పొయ్యి 3) ప్రెషర్ కుక్కర్ 4) సోలార్ కుక్కర్

126. క్రిములను తొలగించడానికి నీటికి ఏ వాయువును కలుపుతారు?

1) ఆక్సిజన్ 2) కార్బన్ డై ఆక్సైడ్ 3) క్లోరిన్ 4) హైడ్రోజన్

127. గ్రామీణ ప్రాథమిక వైద్య సలహాలు పొందడానికి సహాయపడే టోల్ ఫ్రీ నెంబర్ ఏది?

1) 108 2) 110 3) 104 4) 100

128. 'ప్రథమ చికిత్స పితామహుడు' ఎవరు?

1) ఇస్‌మార్క్ 2) చార్లెస్ లావెరిన్ 3) బెంజిమన్ 4) విలియం జె. కాప్

129. తాగే నీటిలో ఫ్లోరిన్ అధికమవడం వల్ల కలిగే వ్యాధి ఏది?

1) కామెర్లు 2) టిటాని 3) ఫ్లోరోసిస్ 4) గాయిటర్

130. 'హరితగృహ ప్రభావం' కలగడానికి కారణమయ్యే వాయువేది?

1) ఆక్సిజన్ 2) కార్బన్ మోనాక్సైడ్ 3) కార్బన్ డై ఆక్సైడ్ 4) మీథేన్

131. విత్తనాలు మొలకెత్తే ప్రయోగంలో ఏ విత్తనం మొలకెత్తుతుంది?

1) గాలిలో ఉన్న విత్తనం 2) సగం నీటిలో సగం గాలిలో ఉన్న విత్తనం

3) నీటిలో ఉన్న విత్తనం 4) అన్నీ

www.eenadupratibha.net

132. 'ఇకెబానా' అనేది ప్రపంచ ప్రసిద్ధిగాంచిన-

1) భారతీయుల పుష్పాలంకరణ విధానం 2) చైనీయుల పుష్పాలంకరణ విధానం

3) పాకిస్థానీయుల పుష్పాలంకరణ విధానం 4) జపనీయుల పుష్పాలంకరణ విధానం

133. రోదసీయుగం ఎప్పటి నుంచి ప్రారంభమైంది?

1) 1957 అక్టోబరు 4 2) 1957 సెప్టెంబరు 4

3) 1959 అక్టోబరు 4 4) 1957 నవంబరు 4

134. విమానాలు ప్రయాణించే వాతావరణ పొర ఏది?

1) ట్రోపో ఆవరణం 2) అయనో ఆవరణం 3) స్ట్రాటో ఆవరణం 4) వాయు ఆవరణం

135. రాజమండ్రి ఏ నది ఒడ్డున ఉంది?

1) కృష్ణా 2) తుంగభద్ర 3) గోదావరి 4) పెన్నా

136. భూమి ఉపరితలాన్ని సముద్రాలు ఎంత శాతం ఆక్రమిస్తున్నాయి?

1) 78% 2) 72% 3) 71% 4) 73%

137. 'రాజతరంగిణి' అనే గ్రంథాన్ని ఎవరు రచించారు?

1) కల్హణుడు 2) హర్షుడు 3) బాణుడు 4) కాదంబరి

138. నూతన శిలాయుగం ఎన్ని సంవత్సరాలు?

1) 25,000 2) 20,000 3) 10,000 4) 5,000

139. విదేశీ వ్యాపారాన్ని సూచించే రెండు తెరచాపలున్న ఓడబొమ్మతో నాణేలు వేయించింది ఎవరు?

1) యజ్ఞశ్రీ శాతకర్ణి 2) గౌతమీపుత్ర శాతకర్ణి 3) పులుమావి 4) శాతకర్ణి

140. శ్రీకృష్ణదేవరాయలు ఏ వంశానికి చెందినవాడు?

1) సంగమ 2) సాళువ 3) తుళువ 4) ఆరవీటి

141. సహాయ నిరాకరణోద్యమం ఎప్పుడు జరిగింది?

1) 1920-22 2) 1917-19 3) 1930-32 4) 1940-42

142. ఏ రాజ్యాంగ సవరణచట్టం ప్రకారం పీఠికను సవరించారు?

1) 24 2) 39 3) 42 4) 44

143. ప్రాథమిక హక్కులను ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?

1) అమెరికా 2) ఐర్లాండ్ 3) ఫ్రాన్స్ 4) కెనడా

144. భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వమున్న దేశాలు ఎన్ని?

1) 10 2) 5 3) 3 4) 4

145. కిందివాటిలో గ్రాఫిక్స్ ఉపకరణం కానిదేది?

1) మ్యాప్ 2) ఫొటోగ్రాఫ్ 3) రిలీఫ్ పటం 4) పోస్టర్స్

www.eenadupratibha.net

146. భావావేశరంగంలో అంచనావేయడానికి తోడ్పడే పద్ధతి ఏది?

1) ఇంటర్వ్యూ 2) చెక్‌లిస్ట్ 3) నిర్ధారణమాపని 4) అన్నీ

147. సామాజిక పరిసరానికి సంబంధించింది-

1) పాఠశాల 2) సముద్రాలు 3) జంతువులు 4) భూమి

148. అనేక ఉదాహరణలతో విస్తారంగా పరిశీలించిన తర్వాత ఏర్పడిన సాధారణీకరణమే-

1) నియమం 2) సూత్రం 3) సిద్ధాంతం 4) భావన

149. పాఠ్యపుస్తకాలను, బోధన అధ్యయన సామాగ్రిని హెచ్చుస్థాయిలో రూపొందించాలని సూచించిందెవరు?

1) కొఠారి కమిషన్ 2) సెకండరీ విద్యా కమిషన్

3) 1986 జాతీయ విద్యావిధానం 4) ఈశ్వరీభాయ్ పటేల్ కమిటీ

150. ఆవాలు : కొవ్వులు :: సోయాచిక్కుడు : .... ఇది ఏరకమైన ప్రశ్న?

1) వర్గీకరణ ప్రశ్న 2) బహుళైచ్ఛిక ప్రశ్న 3) ఖాళీలు పూరించే ప్రశ్న 4) సాదృశ్య ప్రశ్న

---

**సమాధానాలు**

---

1)1 2)2 3)3 4)2 5)3 6)4 7)4 8)2 9)3 10)3 11)3 12)4 13)2 14)2 15)1 16)4 17)1 18)1 19)4 20)1 21)1 22)2 23)1 24)4 25)1 26)2 27)3 28)2 29)1 30)2 31)3 32)1 33)3 34)4 35)2 36)1 37)3 38)4 39)1 40)4 41)2 42)1 43)3 44)4 45)2 46)1 47)3 48)2 49)4 50)2 51)4 52)2 53)1 54)4 55)1 56)2 57)4 58)1 59)3 60)2 61)4 62)2 63)3 64)2 65)4 66)3 67)4 68)1 69)4 70)2 71)4 72)2 73)1 74)4 75)2 76)3 77)3 78)1 79)2 80)3 81)1 82)3 83)2 84)4 85)1 86)3 87)2 88)2 89)2 90)3 91)3 92)4 93)3 94)4 95)3 96)3 97)3 98)2 99)3 100)2 101)2 102)3 103)4 104)2 105)3 106)2 107)2 108)2 109)1 110)2 111)3 112)2 113)3 114)2 115)2 116)3 117)1 118)1 119)4 120)1 121)2 122)2 123)2 124)1 125)4 126)3 127)3 128)1 129)3 130)3 131)2 132)4 133)1 134)3 135)3 136)3 137)1 138)4 139)1 140)3 141)1 142)3 143)1 144)2 145)3 146)4 147)1 148)2 149)1 150)4.

---

www.eenadupratibha.net